



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 8 జూలై 2025 పేజీలు 12


## జాడ లేని కాడెద్దులు

- ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు
- ఖర్చు తక్కువ..సమయం ఆదా
- ఆదరణ కోల్పోతున్న ఎడ్ల బండ్లు



కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 7): వ్యవసాయంలో ఒకప్పుడు దుక్కిదున్నలన్నా..విత్తు విత్తలన్నా, పండించిన పంట ఇంటికి చేరాలన్నా కాడెద్దులు, ఎద్దుల బండి కావాల్సిందే. వ్యవసాయంలో వాటి పాత్ర చాలా కీలకం. ప్రస్తుతం ట్రాక్టర్‌లు, యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో కాడెద్దులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. గ్రామాల్లో ఒకరిద్దరి దగ్గర కాడెద్దులు కనబడుతున్నా..అవి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిన ఎద్దులు..బండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి. రానురాను అంతరించిపోయే ప్రమాదం లేకపోలేదు.

అందుబాటులో ఆధునిక యంత్రాలు మార్కెట్‌లో ఆధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎన్నో ప్రైవేట్ కంపెనీలు వ్యవసాయానికి అవసరపడే ఆధునిక యంత్రాలను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. నాగళ్లు, రోటో వేటర్, కల్టివేటర్, గోర్రు, గునుక, లెవలింగ్ యంత్రం, హర్వేస్టర్ లాంటి యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. మిగతా 2లో

### వ్యవసాయరంగ బలోపేతం, రైతుసంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**చేగూర్‌లో సింగిల్‌విండో భవన నిర్మాణానికి భూమిపూజలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 07): తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్నదాతలను పట్టించుకోకపోవడంతో భూసమస్యలతో రైతు కుటుంబాలు నిత్యం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం భూసమస్యలకు పరిష్కారం చూపి రైతులను ఆదుకునేందుకు భూభారతి ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తెచ్చినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో

# ఫ్యూచర్ సిటీ భవిష్యత్తులో మహానగరం

- ఇక్కడ భూములకు మార్కెట్ లో కోట్ల విలువ
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఫార్మాసిటీ కోసం భూములుఇచ్చిన రైతులకు లాటరీ పద్ధతి ద్వారాప్లాట్ల పంపిణీ
- భారీ బందోబస్తు మధ్యన లాటరీ ప్రక్రియ






కందుకూరు,మేజర్ న్యూస్ (జూలై 07)రాబోయే కాలంలో ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ ఒక మహానగరంలో కాబోతుందని ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి, అన్నారు.ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారంతో పాటుప్లాట్ల పంపిణీ కార్యక్రమం లాటరీ పద్ధతి ద్వారా కందుకూరు మండలంమీరు ఖాన్ పెట్, పంజాగూడ రెవెన్యూ లలో మిగతా 2లో

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 07)ః ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 2లో

# ఫ్యూచర్ సిటీ భవిష్యత్తులో మహానగరం




**మొదటిపేజీ తరువాయి...** సోమవారం రంగారెడ్డి జిల్లాకలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భూ నిర్వాసితులకు ప్లాట్ల పంపిణీచేశారు. యాచారం మండలం కూర్మిద్ద రెవిన్యూ ఫార్మారైతులకు ప్లాట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ నీ గ్రీన్ సిటీగా మార్చుడం కోసం సీఎంరేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ 320 సీట్ల రోడ్డు ఫార్మాలే అవుట్ నుండే రోడ్డు నిర్మాణం జరుగుతుందని తద్వారా రాబోయే లేఅవుట్ నుండే రోడ్డు నిర్మాణం జరుగుతుందని, రాబోయేకాలంలో ఇక్కడి భూములకు ఎకరా కోట్లలో ధర ఉంటుంది ఆయన అన్నారు.అదేవిధంగా ప్లాంట్లకు గజం ధర లక్ష రూపాయలు కాబోతుందని ప్లాట్లు అమ్ముకోవద్దన్నారు.

★బీఆర్ఎస్ హాయంలో నే ఫార్మా రైతులకు ప్లాట్ల కేటాయింపు.

★మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నే వర్మ సిటీ కోసం భూములు ఇచ్చినరైతులకు పరిహారం అందజేయడం జరిగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రతి రైతుకుభూమికి పరివారం తోపాటు ఎకరానికి 121 గజం చొప్పున ప్లాట్లుకేటాయించడం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఫార్మా రైతులకుమేలు కోరి పరిహారంతో పాటు ప్లాట్లు కేటాయించడం ఎంతో సంతోషంఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రైతులకు ప్లాట్ల పంపిణీ లుకాలయాపన చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఫార్మా రైతులకు ప్లాట్లుపంపిణీ చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు.లాటరీ ద్వారా ఫార్మా భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్ల పంపిణీ.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.యాచారం మండలం కురిమిద్ధ, మేడిపల్లి, నానక్ నగర్, తాడిపత్రిరెవెన్యూ గ్రామాలకు ఫార్మా రైతులకు ప్లాట్లు పంపిణీ, అదేవిధంగాకందుకూరు మండలం మీరు ఖాన్ పెట్, ముచర్ల, పంజాగుట్ట రెవెన్యూగ్రామాలలో ఫార్మా రైతులకు ప్లాట్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.సీరియల్ ప్రకారం, లాటరీ ద్వారా ప్లాట్లు ను కేటాయించడంజరుగుతుందన్నారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమంఉంటుందన్నారు. ఫార్మా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు.

★పోలీసు బందోబస్తు మధ్య ఫార్మా రైతులకు ప్లాట్ల పంపిణీ.:-

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రభుత్వంమూడంచెల విధానంతో పోలీసు బంధబస్తు ఏర్పాటు చేశారు. ఫార్మారైతులు వారి యొక్క ప్రొసీడింగు ఉన్న వారినే పోలీసులుఅనుమతిచ్చారు. కార్యక్రమంలో అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 07) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ జన్మదినం సందర్భంగా సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు కొండ్రు పురుషోత్తం, బచ్చిగళ్ల రమేష్, వద్దిగళ్ల బాబు, మల్లెల రఘు లు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యవసాయరంగ బలోపేతం, రైతుసంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





**మొదటిపేజీ తరువాయి...** వ్యవసాయ రంగబలోపేతం, రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.. నందిగామ మండలం చేగూర్‌లో సోమవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో నూతన భవనం, గోదాం నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి ముఖ్య అతిధిగా హాజరై సింగిల్‌విండో చైర్మన్, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ క్రింద లోన్లు లభ్యమయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట నిలుపుకున్నట్లు తెలిపారు. సన్న వడ్లకు బోనస్, ఎకరాకు 12వేల రూపాయల పంటల పెట్టుబడి సాయంతో రైతుభరోసా అందిస్తూ అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన ఉద్ఘాటించారు. రాబోవు యేడాది కాలంలో ఆధునిక వసతులతో సింగిల్‌విండో కార్యాలయ భవన నిర్మాణంతో పాటు గోదాం నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల వ్యవసాయ పంటలకు, వ్యవసాయ ఉత్పత్తుల్లో చేగూరు సొసైటి ప్రగతి బాటలో నడవడం గర్వకారణం అన్నారు. అర్హులైన రైతులంతా సింగిల్‌విండో ద్వారా రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలని సూచించారు. సొసైటీ భవనం ఏర్పాటు అనంతరం రైతులకు అందుబాటులోబ్యాంకు ఏర్పాటు చేసి సేవింగ్ అకౌంట్ తెరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ లు జట్ట కుమార్,కావలి కృష్ణ,, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, ఏజీఎం దయాకర్ రెడ్డి, చంద్రకుమార్, షాద్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, ఆవుల మంద శివశంకర్, గుండాల వేణుగోపాల్, అంజునీ గౌడ్, బుగ్గ నర్సింహులు, మంకాల శ్రీశైలం, మల్లపురం యాదయ్య, బుగ్గ శ్రవణ్, రాజశేఖర్, సీఈఓ వెంకటయ్య, పిఎసిఎస్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ.... సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాడ లేని కాడెద్దులు

**మొదటిపేజీ తరువాయి...** వ్యవసాయానికి పనికి వచ్చే యంత్రాలను కొనుగోలు చేసి ట్రాక్టర్ల సహాయంతో పొలం పనులు కొనసాగిస్తున్నారు. యంత్రాలను కొనుగోలు చేసే వారు పెరిగిపోవడంతో ఎద్దుల నాగలితో దుక్కిదున్నే కాలం కనుమరుగైంది.

గతంలో భలే గిరాకీ

వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతులు ఎద్దులు, బండ్లను సిద్ధం చేసుకునే వారు. వాటికి మంచి గిరాకీ ఉండేది. సాగుకు అవసరమైన పనులు చేయించుకునేందుకు రైతులు ఎద్దులు, నాగలి ఉన్న వారిని ముందుగానే మాట్లాడుకొని ఈ రోజు మాదగ్గరికి రావా అని అడ్వాన్స్ కూడా ఇచ్చేవారు. దీంతో పాటు కూలీలకు కూడా పనులుండేవి. ఇప్పుడు కేవలం కలుపుతీసేందుకు, పురుగు మందులు పిచికారి చేసేందుకు తప్పితే కూలీలకు పనులు ఉండటం లేదని రైతులు చెబుతున్నారు.

యంత్రాలతో వ్యవసాయ పనులు

వ్యవసాయ పనులకు ట్రాక్టర్లతో కల్టివేటర్ పెద్దనాగలి, గొర్రు, డోదర్లతో చదును, విత్తనాలు వేయడం, పంట చేతికి వచ్చిన తర్వాత హార్వేస్టర్‌తో పంట కోయడం, వరి గడ్డిని సైతం గడ్డి కట్టే యంత్రాలతో గడ్డిని సమకూర్చుకోవడం ఇలా వ్యవసాయ పనుల్లో ట్రాక్టర్ కీలకమైంది. యంత్రాలను ఉపయోగించి రైతులు సేద్యం చేస్తున్నారు.



## చౌదరి గూడెంలో ఘనంగా పీర్ల పండుగ



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:7):. మండల కేంద్రము లో సోమవారం నాడు ఘనంగా పీర్ల పండుగ జరిపారు. చౌదరి గూడెం గ్రామానికి జిల్లేడు, తూంపల్లి, ఇంద్రా నగర్, గుఱ్ఱం పల్లి గ్రామాల నుంచి పీర్లను చౌదరి గూడెం లో నీ పీర్లను అలై బలై తీసుకొని అక్కడి నుండి అదే గ్రామములోని మక్కా మసీదు వరకు వెళ్లి తిరిగి అయాగ్రమాలకు వెళ్ళిపోతాయని ఆ గ్రామ మైనారిటీ నాయకుడు అజ్మర్ తెలిపారు. ఈ పీర్ల పండగ ఎన్నో ఏళ్ల నుండి ఆయా గ్రామాల పీర్లు ఇక్కడికి వస్తాయని ఆయన తెలిపారు. ఈ పీర్ల పండుగ ను కులమతాలకతీతంగా జరుపుకుంటారని అజ్మార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సయాథ్ హాఫిజ్, పడకంటి వెంకటేశ్, మీది గడ్డ బాబు రావు, మాశుల సత్యాయ్యా, ఈ. ఎల్లేశ్వరు, బెక్కెం శేశిధర్, మాజీ ఎం పి పి. బస్వరజ్ గౌడ్, ఏజ్జాస్ అలీ, జబ్బార్, అక్రమ్ కొండి యాదయ్య ఇంద్రా నగర్ జబ్బార్, వరుకల శివరాజ్, పొట్ల లక్ష్మణ, మంగలి శేకర్ చంద్ర బాబు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సెక్ కాలిల్ హామధ్అయాగ్రామల ప్రజలు, స్థానిక ఎస్. ఐ. విజకుమర్ బారి పోలీస్ బందబస్తు లో ఘనంగా పీర్ల పండుగ జరిపారు.

# పరిగి ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్‌కు హోం మంత్రి ఇవ్వాలి

- నియోజకవర్గ అభివృద్ధి టి.ఆర్.ఆర్ తోనే సాధ్యం
- మంత్రి పదవి ఇవ్వకపోతే నిరాహార దీక్ష చేస్తా
- మైనారిటీ నాయకులు అంజత్ ఖాన్



పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 07)ః పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి హోంమంత్రి ఇవ్వాలని మైనారిటీ నాయకులు అంజత్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన ఎనలేని సేవలు చేశారనిఅన్నార. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసింది పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, యువతకు ఆదర్శంగా ఉన్నారని తెలిపారు. పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇస్తే ఆయన ఆ పదవికి వన్నె తెస్తారని అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితోపాటు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. టెక్నాలజీ విద్యావేత్త ఆర్థిక రాజకీయ సమతుల్యతలు కలిగిన దార్శనికుడని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టాలని అన్నారు. మంత్రి పదవి ఇవ్వకపోతే నిరాహార దీక్షకు పూనుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రజలందరికీ 6 గ్యారంటీలు అందేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

# భయాందోళనలో ఘనాపూర్ గ్రామస్తులు

## వీధి కుక్కలను తొలగించండి.కార్యదర్శికి వినతి







మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై07)వీధి కుక్క దాడి చేయడంతో ఓ వృద్ధుడు చికిత్సపొందుతూ ఆదవారం మృతి చెంది నట్లుఘనాపూరం గ్రామస్తులు తెలిపారు.మర్పల్లి మండల పరిధిలోని ఘనాపూరం గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలుఇలా ఉన్నాయి.ఘనాపూరం గ్రామానికి చెందిన వడ్ల నాగమూర్తి:(70)అనే వృద్ధుడుశనివారం ఉదయం తమ వీధిలోని చెత్త ట్రాక్టర్ రావడానికి దార ఇరుకుగా ఉండడం తో నాగమూర్తి తమ చెత్తను చెత్త ట్రాక్టర్‌లోకి వెయ్యడానికి చెత్తను తీసుకుఒని వెళ్ళుతుండగా ఎదుగుండగా వచ్చిన ఓ బలమైనా కుక్క తన పై పడి మొకం పై విచ్చలవిడిగా కరవడంతో చుఏట్టు పక్కల వారు వచ్చి కుక్కను బెదిరించి నాగమూర్తిని చికిత్సనిమిత్తం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రీకి తరలించగా చికిత్స పొందుతూఆదివారం సాయత్రం మృతా చెందినట్లు గ్రామస్తులు కొందరు తెలిపారు.గారమంలో సుమారు 150 వీధి కుక్కలు ఉన్నాయనీ వాటి బారినుంచి తమ గ్రామ ప్రజలను రక్షించాలనీ ఆ గ్రామస్తులు గ్రామ కార్య దర్శికి వినతి పత్రాన్ని అందజేశారుమండలంలోని ఏ గ్రామంలో చూచిన వీధి కుక్కలు విపరీతంగా ఉన్నాయని వాటినిదూరం చెయ్యాలనీ మండల ప్రజలు కోరుతున్నారు.

# ఓటరు జాబితాను తప్పులు లేకుండా సిద్ధం చేయాలి

- బూత్ లెవల్ అధికారులకు శిక్షణ - తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్





యాలాల్ మేజర్ న్యూస్ (జులై 7) తప్పుల్లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు.సోమవారం యాలాల్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శిక్షణ శిబిరంలో ఫామ్-6, ఫామ్-6ఏ, ఫామ్-6బి, ఫామ్-7,ఫామ్-8 లపై శిక్షణపై అధికారులు,ట్రైనర్లు,సూపర్ వైజర్ లు ఓటర్ల నమోదులో జాగ్రత్తగా నిర్వహించాలని,బీఎల్ఎలు ఇంటింటికి తిరిగి 18ఏండ్లు నిండి ఓటరునమోదుకు అర్హులైన వారికి గుర్తించాలన్నారు.ఓటరు నమోదులో మార్పులు,చేర్పుల, చనిపోయిన వారి వివరాల తొలగింపు వంటి వివరాలను పకడ్బందీగా సేకరించానల్నారు. ఓటరు నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట స్వామి డిప్యూటీ తహసీల్దార్,కిరణ్,ఆర్ఐ వేణు శివచరణ్,ఎంపీఓ గాలి యాదయ్య,మాస్టర్ ట్రైనర్స్ గాజుల వీరేశం,గాజుల బస్వరాజ్,మండల పరిధిలోని బీఎల్ఎలు శిక్షకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనర్ జ్యోతి కలిసిన ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై 07): నూతనంగా తూముకుంట పురపాలక సంఘం కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎం.ఎన్.ఆర్ జ్యోతి ని మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి సోమవారం పురపాల సంఘం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 07)పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటికి ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెల్లిమిళ్ల ఆనందం, మాజీ వార్డ్ సభ్యుడు మొత్కూర్ వెంకటేష్, స్థానిక నాయకులు కడుమూరి రాంరెడ్డి, అయ్యిలగారి కృష్ణయ్య, ఎర్ర సత్యనారాయణ రెడ్డి, మైపాల్, జావిద్, రసీద్, రుక్కు, రఫీక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భూమి కలిగిన ప్రతి రైతుకు ఫార్మర్ ఐడి తప్పనిసరి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 07)భూమి కలిగిన ప్రతి ఒక్క రైతుకు ఫార్మర్ ఐడి తప్పనిసరి అని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో ఏఈఓ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉన్నట్లుగా భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందని దానికి అనుగుణంగానే వ్యవసాయ సంబంధిత పథకాలు అందుతాయని స్పష్టం చేశారు.

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కుక్ ఉద్యోగానికి అవకాశం

- జూలై 11 లోపు దరఖాస్తులు పంపాలి - ఎంపికకు ప్రత్యక్ష నిరూపణ తప్పనిసరి -జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 7):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్కేసర్ మండలం, ఎదులాబాద్ గ్రామంలోని అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో కుక్ (అవుట్ సోర్సింగ్) ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి అర్హత కలిగి, ఎక్కువ మందికి వంట చేయగల సామర్థ్యం గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు ప్రత్యక్ష నిరూపణ (డెమోన్స్ట్రేషన్) ఇవ్వవలసి ఉంటుందని వివరించారు.అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ: 11-07-2025, సాయంత్రం 4:30 గంటల లోపు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సమర్పించాల్సిందిగా డిఇఓ ఐ.విజయకుమారి సూచించారు.

# కాంగ్రెస్ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసికట్టుగా కృషిచేయాలి

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి ▶▶ పార్టీ బలోపేతానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యతనిస్తాం ▶▶ మైసిగండిలో యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి









కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 07): గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ శ్రేణులంతా కలిసికట్టుగా కృషిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రాబోవు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి ఎస్.కె ప్యాలెస్‌లో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగా లక్ష్మీకాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నేతలతో కలిసి దళపతిగౌడ్ ఎమ్మెల్యే కసిరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చే ప్రతి పిలుపులో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతానికి పాటుపడాలన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను యువజన కాంగ్రెస్ శ్రేణులంతా ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళ్ళాలని సూచించారు. అంతేగాకుండ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములను చేసి కాంగ్రెస్‌కు ప్రజలందరిని చేరువచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యూత్ కాంగ్రెస్‌కు దిశానిర్దేశం చేశారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పటిష్టంగా ఉండి పార్టీ మద్దతు అభ్యర్థుల గెలుపుకు అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూత్ కాంగ్రెస్ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. తమ సమావేశానికి విచ్చేసి దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డికి దళపతిగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు బిచ్య నాయక్, చేగూరి వెంకటేష్,లతో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగా లక్ష్మీకాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌లు రామచంద్రరెడ్డి, అరవింద్, తాలూకా ఇన్‌చార్జ్‌లు దయాసాగర్ రెడ్డి, బాలకోటి, శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు క్యామ రాజేష్,, అభినవ్‌రెడ్డి, అనిల్‌గౌడ్, తాలూకా ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ప్రధాన కార్యదర్శులు అనిల్, నరేష్, బాలరాజు, యూత్ కాంగ్రెస్ కడ్తాల్ మండల అధ్యక్షులు బోసు రవి, ఆమనగల్లు మండల వస్పుల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు శివగౌడ్, బాలరాజు, భరత్‌గౌడ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# వనం పల్లిలో బిసి సేన ఆధ్వర్యంలో బిసి పురుషుల గ్రామ కమిటీ ఎన్నిక



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:7): మండల పరిధిలోని వనం పల్లి లో సోమవారం నాడు బి సి సేన మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య, మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశామని జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. బోయ చెన్నయ్య మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు భర్కా కృష్ణ ఆదేశాల మేరకు ఈ రోజు వనం పల్లి లో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మండల మహళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ గత నెలలోనే మండలం లో నీ అన్ని గ్రామాల లో మహిళా కమిటీ లు వేయడం జరిగిందని అమే తెలిపారు. మనం రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆమె కోరారు. మన బి సి లు అంతా కలిసి రావాలని, పార్టీల కతీతంగ పనిచేద్దామని అమే సూచించారు. సదర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ము స్థానిక సంస్థల ఎన్నికల్లో బి సి లకు 42. శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీ సి ల కు 42. శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు మనం పోరాడాలని పిలుపునిచ్చారు. మన బి సి లు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి మన బి సి లు ఏకథాటి పైకి రావాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్ మాట్లాడుతూ వనం పల్లి గ్రామంలో బి సి సేన ఆధ్వర్యంలో నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నికైన రని వెంకటేశ్ తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా వనం యాదయ్య, ఉపాధ్యక్షులుగా చాకలి మల్లేష్, బర్ల శ్రీను. ప్రధానకార్యదర్శి గా సూరారం చంద్రయ్య. కార్యదర్శులుగా ఊరాడి మల్లేష్, జంగీర్, కోశాధికారిగా వనం జంగయ్య, మీసాల సాయన్న లను ఏకగ్రీవంగా ఎన్నికైన రని వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దామోదర్, పుట్టి రాజు, చెన్న బాలరాజు, ప్యటా శ్రీకాంత్, వనం పల్లి బి సి సేన మహిళా లు తదితరులు పాల్గొన్నారు.

# కేజిబివిలోని నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

▶▶ కొందుర్గు కస్తూర్బ పాఠశాల అభివృద్ధికి విరాళాల వెల్లువ... ▶▶ ప్రతిభ కనబర్చిన పదిమంది విద్యార్థులకు రూ. వేల నగదు ప్రోత్సహక బహుమతి ఆయనను అనుసరిస్తూ భారీగా ముందుకు వచ్చిన దాతలు ▶▶ రూ. 10లక్షలకు పైగా కస్తూర్బా బాళికల పాఠశాల అభివృద్ధికి వెల్లువెత్తిన విరాళాలు దాతలకు ఎమ్మెల్యే శంకర్ అభినందనలు







కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 07) : కస్తూర్బా గాంధీ బాళికల పాఠశాలలో నాణ్యమైన విధ్య అందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అనంతరం ఆయన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కేజిబివి పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళల నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మండలంలోని కేజిబివి పాఠశాలలో అదనపు తరగతి గదులు ఒక భవనాలను రూ. 2.30 కోట్లతో ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆయన ఈ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో అత్యధిక ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఒక్కోరికి రూ. 5వేల చొప్పున మొత్తం రూ. 50వేల రూపాయలను తన సొంత ఖర్చులతో నగదు ప్రోత్సహకాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రహరి నిర్మాణం, సిసి రోడ్డు లేక ఎదురౌతున్న ఇబ్బందులను ఉపాధ్యాయులు వివరించడంతో దానిని కూడా ఆయన మంజూరు చేయడం ఎంతో విశేషం. అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున విరాళాలు అందించిన ప్రతిఒక్కరికి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

దాతల సహకారం ఎంతో గొప్పది

పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించిన దాతల సహకారం ఎంతో గొప్పదని పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. నేతలు గోపాల్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి రూ. 5లక్షలు, మాజీ ఎంపిటిసి మంజుల మల్లేష్ గౌడ్ రూ. 1లక్ష, గిరిజన నేత మంగులాల్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి లు రూ. ఒక లక్ష, మహిపాల్‌రెడ్డి 20,000 లు విరాళాలు అందించారు. ఇలా దాతలు అందరు ఒక్కసారిగా ముందుకు వచ్చి పాఠశాల ప్రగతికి స్పంధించి విరాళాలు అందించినందుకు విద్యార్థుల ఆనందానికి అంతులేదు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలందరికి పాఠశాల ఉపాధ్యాయులుబృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మిఅనురాధ, పాఠశాల ప్రత్యేక అధికారి నిస్సి ఉపాధ్యాయుల బృందం, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మహమ్మద్ ఇబ్రహిం, గ్రామ సర్పంచ్ షరీఫ్ జంగీర్, కాంగ్రెస్ మండల పార్టీ పిఎసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బ్యాగరి రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, పాహీమ్, నర్సిములు, పహీల్వాన్, శ్రీను, విద్యార్థిని తల్లిదండ్రులు కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

## ప్రజల హృదయాల్లో ఎమ్మార్పిస్ ఉద్యమం సజీవం

### ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ళ ఉపేందర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 07): ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ ఆద్వర్యంలో మూడు దశాబ్దాలు చేసిన ఉద్యమ పోరాటం ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిందని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ్మా ఆద్వర్యంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ దండోరా జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు ఎమ్మార్పిఎస్ నిరంతరం అండగా నిలుస్తుందన్నారు. వర్గీకరణ ద్వారా ఎమ్మార్పిఎస్ భవిష్యత్ తరాలకు బతుకు నిచ్చిందని, సమాజానికి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించిందన్నారు. దేశ వ్యాప్తంగా పీడిత ప్రజలను ఏకం చేసి అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఎమ్మార్పిఎస్‌ను స్థాపించి ఎక్కడ అన్యాయం జరిగినా వారి పక్షాన నిలిచి పోరాడారని గుర్తు చేశారు. పాలకులు విస్మరించిన సమస్యలు, ప్రతిపక్షాలు పట్టించుకోని అంశాలను ఎజెండాగా చేసుకుని ప్రజల పక్షాన పోరాడారని అన్నారు. ఎమ్మార్పిస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జి భూషణ్, నాయకులు ప్రవీణ్, సురేశ్, లింగం, వెంకటేశ్, యాదయ్య, దర్శన్, జంగయ్య, సుదర్శన్, సత్యం, దశరథ్, శివ, రాజు, మహేందర్, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో సదుపాయాల కల్పన తనిఖీ చేసిన ఎంపీడీవో గమ్యా నాయక్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 07)ః దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమ నందు ఎంపీడీవోగమ్యా నాయక్ మండల విద్యాధికారి వెంకట్ తో కలిసి కళాశాలకు విచ్చేసి కళాశాలలోని సదుపాయాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలన్నీ నెలకొని ఉన్న సమస్యలపై గౌరవ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలపై రిపోర్ట్ ను తయారుచేసే భాగంలో సోమవారం నాడు కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోగమ్యా మండల విద్యాధికారి వెంకట్ కళాశాల ప్రిన్సిపల్ రూప లక్ష్మి తో కలిసి కళాశాల తరగతి గదులు కళాశాల ఆవరణ పరిశీలించి కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు ప్రధానంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం లేకపోవడం వల్ల సాయంత్రం పూట సెలవు రోజులలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని ఇతర సమస్యలను ప్రిన్సిపల్ వారికి తెలియజేశారు. అన్నిటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా తీర్చే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. కళాశాలలోని తరగతి గదులను బోధన తీరును ఆఫీస్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గమ్యా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి వారి యొక్క లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రయత్నం చేయాలని గొప్ప వ్యక్తులైన కలామ్ వంటి శాస్త్రవేత్తలు పేదరికం నుండి అత్యున్నత పదవి పొందే స్థాయికి చేరడానికి చదివే కారణమని తెలియజేశారు. ఈ పర్యటన లో విద్యాధికారి విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి అయిన తమ వంతు సహకారాన్ని అందిస్తామని వాటి అన్నిటిని సద్వినియోగం చేసుకొని కళాశాలకు తల్లిదండ్రులకు పేరు వచ్చేటట్లుగా ప్రవర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాధ, శ్రీవిద్య, రాములు, లక్ష్మయ్య, సునీత, మధుసూదన్, శ్రీధర్ కుమార్, సువర్ణ, శ్రీకాంత్, సానియా సుల్తానా, చంద్రశేఖర్ రెడ్డి, నాన్ టీచింగ్ సిబ్బంది వెంకటయ్య, ఫరీద్, నరసింహులు,గౌరమ్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

- కీసరలో కార్మిక సంఘాల నిరసన
- జీవో నెం.282 రద్దు చేయాలి
- 8 గంటల పని దినానికే మద్దతు



కీసర,మేజర్ న్యూస్(జూలై 7):జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కీసర చౌరస్తాలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు కరపత్రాల పంపిణీ చేసి సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో.. సీఐటీయూ జిల్లా నాయకులు బంగారు నర్సింగరావు మాట్లాడుతూ, అన్ని రంగాల కార్మికులు సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను పక్కనపెట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
10 గంటల పని జీవో రద్దు చేయాలి తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.282ను తక్షణమే ఉపసంహరించాలనీ, 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డి.యాదన్న, పి.శివబాబు, ఎం.నరసింహ స్పష్టంగా కోరారు. ఉద్యోగుల శ్రమను దుర్వినియోగం చేసే విధంగా ఉన్న ఈ జీవోలను కార్మిక సంఘాలు ఉపేక్షించబోవని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. శివబాబు, జిల్లా నాయకులు ఎం. నరసింహ, మండల నాయకులు రవీందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ మున్సిపల్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కూడా సంఘీభావం తెలిపారు.

## కల్లుగీత కార్మికుల పొట్టగొడితే ఊరుకునేది లేదంటూ హెచ్చరించిన గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 07) : కల్లు గీత కార్మికుల పొట్టగొడితే చూస్తూ ఊరుకునేది లేదని అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, గౌడ సంఘాల జేఏసి చైర్మన్ కూరెళ్ళ వేములయ్య గౌడ్, గౌడ ఐక్యకార్యచరణ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ లు హెచ్చరించారు. వెంచర్లో తాటిచెట్లు తొలిగించి తమకు ఉపాధి లేకుండా చేశారంటూ వెంకటాపూర్, చౌదరిగూడ, నారపల్లి, కొర్రెముల గ్రామాల కల్లుగీత కార్మిక గౌడ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక నిరహార దీక్షకు సంఘీబావం తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రియల్ వ్యాపారి తన వ్యాపారం కోసం 300 కుటుంబాలకు ఉపాధిగా నిలిచిన 85 తాటిచెట్లను కూల్చివేదం ఏమిటని మండిపడ్డారు. వంద సంవత్సరాలకు పైగా ఉన్న తాటి చెట్లను రియల్ వ్యాపారి కూల్చుతుంటే అధికారులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చి తగు విచారణచేసి గౌడన్నలకు న్యాయం చేయాలని, లేదంటే గౌడ సంఘాలు ఏకమై ఆందోళన ఉధృతం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బోయేపల్లి శ్రీలత గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పాండాల దశరథ గౌడ్, యాదాద్రీ భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి రాములు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బందారం అనిల్ గౌడ్, కార్మిక సంఘం అధ్యక్షుడు కట్ట దర్శన్ గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు భైరు పాండు గౌడ్, బండ్లగూడెం అనిల్ గౌడ్, పల్లె బిక్షపతి గౌడ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సమాజం మద్దతుతోనే ఎమ్మార్పీఎస్ లక్ష్యాన్ని ఛేదించింది : మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ



ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 7): ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినాన్ని మండల పరిధిలోని కెరెల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లికండ్ల ఆనంద్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేరెల్లి గ్రామంలో మాదిగలు, గ్రామంలోని వివిధ కుల పెద్దలతో కలిసి ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భవ ఉత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేసి మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యమాన్ని నడిపిందంటే ఎమ్మార్పీఎస్ లో పనిచేసి ప్రాణాలు సైతం త్యాగం చేసినటువంటి నికార్సైన కార్యకర్తల త్యాగం అలాంటి ఉద్యమ వీరులకు జోహార్లు తెలుపుతూ వాళ్ళ త్యాగం ముందు ఏది కూడా తూగదని అదేవిధంగా ప్రజాస్వామ్యబద్ధంగా 30 సంవత్సరాలు ఈ ఉద్యమం ఇంత సుదీర్ఘంగా నడవడానికి సమాజంలో ఉండబడే అన్ని కులాల మద్దతు ఉన్నందువల్లనే ఈ జెండా పేదల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందని విషయం తెలియజేస్తూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పిల్లికండ్ల రాజు, మండల నాయకులు రాజు, అనంతయ్య, జంగయ్య,అంజయ్య, తిప్పని గోపాల్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి,దయాకర్ రెడ్డి మహేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, లాలయ్య,కుత్బుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జాబ్ మేళా

### జిలా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 07)ః టీంలీస్ సర్వీసెస్ లిమిటెడ్ (హైరింగ్ డి-మార్ట్ కోసం) హైదరాబాద్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జులై 09 బుధవారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డి-మార్ట్ నందు సుమారు " 200" (క్యాషియర్, సేల్స్ అసోసియేట్స్) పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 నుంచి 24 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి అంతకంటే ఎక్కువ (పాస్ లేదా ఫెయిల్), విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మట్టి గణపతులను పూజించాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి కే.ఉపేందర్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 07)ః వికారాబాద్ జిల్లాలోని కుమ్మరి కుల వృత్తుల వారిని ప్రోత్సహించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టర్ అఫ్ పారిస్ ని నిర్మూలించడానికి మట్టి గణపతులను పూజించాలని రెవిన్యూ డివిజినల్ ఆఫిసర్స్, మున్సిపల్ కమిషనర్లు తహశిల్దార్ లను, యం.పి.డి.ఓ లను మరియు జడ్.పి.టి.సి లను, ప్రజా ప్రతినిధులను యువజన సంగాలను కోరనైనది. వినాయక చవితి పండగను పురస్కరించుకొని మట్టి వినాయకులు కావలసిన వారు దిగువ తెలిపిన వ్యక్తుల వద్ద నుండి పొందగలరని జిల్లా వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి కే.ఉపేందర్ తెలిపారు. అవసరమైన వారు కుమ్మరి అంజిలయ్య ఫోన్ నంబర్ 9391645200 కొడంగల్,కుమ్మరి శ్రీశైలం యాలాల్ 9640518846 తాండూర్, కుమ్మరి గౌరీ శంకర్ 9676038986 పరిగి, కుమ్మరి అంజిలయ్య 9966466982 వికారాబాద్ సంప్రదించాలన్నారు.

# వర్గీకరణ ఫలాలు అందించాలి

### సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి




దోమ, మేజర్ న్యూస్ (జులై 07)ః పోరాటాల ద్వారా సాధించుకున్న వర్గీకరణతో మాదిగ జాతికి దాక్కాల్సిన ఫలితాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాల్సిందే నని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం దోమ మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ ఆవిర్బావ దినోత్సవం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం కు దోమ మండల కమిటీ ఆహ్వానం మేరకు హాజరై మాట్లాడారు హరిజన సోదరులు ఎన్నో ఏళ్లుగా పోరాడి దక్కించుకున్న వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని కోరారు. ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ యాదవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు బందయ్య, మల్లన్న,శేఖర్, రమేష్, దస్తయ్య వెంకటేష్, సంగం నాయకులు పాల్గొని కేక్ ను కట్ చేయించారు.

# నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే సబితా రెడ్డి

## బాలాపూర్‌లో వి ఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07): బాలాపూర్ చౌరస్తాలో చుట్టూ ఉన్న నిరుపేద కుటుంబాలు ఆ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని వి ఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యాన్ని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ బాలాపూర్ చౌరస్తాలో వి ఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యజమాని ఆధ్వర్యంలో నాణ్యమైన వైద్యం అందించడానికి ముందుకొచ్చి హాస్పటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తోపాటు బిజెపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ, నాయకులు హాజరై ప్రజ్వలన వెలిగించారు. విచ్చేసిన అతిథులకు హాస్పిటల్ యజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... ఇక్కడ నున్న చుట్టుపక్కల కాలనీల్లో ఎక్కువ శాతం నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నారాని, వారికి అనుకూలంగా నాణ్యమైన వైద్యం అందించాలని వారు కోరారు. వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని యజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు నాయకులు ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నేతలతో పాటు ప్రజా ప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ నేతలతో పాటు నాయకులు, అభిమానులు యువకులు మహిళలు హాస్పిటల్ యజమాన్యం జి.ఎం సైదులు, ఎం.డి డాక్టర్ రామ్ ప్రదీప్, డాక్టర్ జనరల్ ఫిజికల్ ఆశ్లేష్ రెడ్డి, సీఎంఓ హెచ్ఆర్ బి ప్రసాద్, కుటుంబ సభ్యులు, హాస్పిటల్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాడ్గుల మండలానికి మహర్ధశ

- ఈనెల 11న మాడ్గులలో రూ. 91.70 కోట్లతో వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు
- మాడ్గులలో రూ.12.70కోట్లతో చేపట్టే సిహెచ్‌సి భవన నిర్మాణానికి భూమిపూజ
- రూ.2కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రత్యేక మరమ్మత్తులు, రూ.2కోట్లతో గ్రంధాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన
- రూ. 75 కోట్లతో కోనాపూర్ గేట్ నుండి మాడ్గుల, మాడ్గుల నుండి దేవరకొండ డబుల్ రోడ్డుకు భూమి
- కాంగ్రెస్ శ్రేణులు, మండల ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 07): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో మాడ్గుల మండలానికి మహర్ధశ చేకూరుతున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు అన్నారు. మాడ్గుల అల్లుడైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మాడ్గుల మండలంలో 91కోట్ల 70లక్షల రూపాయల నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ఈనెల 11న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మ, రహదారులు, భవనాల శాఖమంత్రి కోమటి వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ అండ్ టూరిజమ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్ నివాసంలో మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ నాయకులు ఆరోగ్యరెడ్డితో కలిసి కొండల్‌రెడ్డి, సాయిరెడ్డిలు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 12కోట్ల 70లక్షల రూపాయల నిధులతో 30 పడకల స్థాయికలిగిన కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మారుస్తూ ఈ యేడాది మార్చి 20న ఉత్తర్వులు వెలువరించడం జరిగిందని, ఇట్టి భవన నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మచే భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా 75 కోట్ల రూపాయల నిధులతో చేపట్టే ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ నుండి మాడ్గుల వరకు అదే విధంగా మాడ్గుల నుండి దేవరకొండ రోడ్ డబుల్ రోడ్ నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భూమిపూజ



నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 2కోట్ల రూపాయల నిధులతో చేపట్టే మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేక మరమ్మత్తులకు, మరో 2కోట్ల రూపాయల నిధులతో చేపట్టే గ్రంధాలయ అధనపుభవన నిర్మాణానికి రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు శంఖుస్థాపన చేయనున్నట్లు సూధిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డిలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిఎడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాడ్గుల మండల ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

# సమాజంతో కలిసి ఎదగాలన్న పట్టుదలే ఎమ్మార్పీఎస్ లక్ష్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 7) : సమాజంతో కలిసి పోవాలన్న, ఎదగాలన్న, పట్టుదల,ఆకాంక్షలతో ఏర్పడిందే ఎమ్మార్పీఎస్ అని మండల అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు, మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఈ సందర్భంగా నిర్వహించి ,స్వీట్లు పంచి పెట్టిన అనంతరం వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటి పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ 1994 సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి అ నే మారుమూల గ్రామంలో సుమారు 20 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్, మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటంతో ఎస్సీవర్గీకరణను సాధించుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దరువుల రామచందర్, పులి కంటి మైసయ్య, వస్పుల సాయిలు. తుడం కిరణ్ , మల్లెపొగు మల్లేష్, జంతుక విజయ్ కుమార్, వస్పుల శ్రీరామ్, మంద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

★ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లాటి సుధాకర్ మాదిగ



మంచాల, మేజర్ న్యూస్ (జులై 07) : మాదిగల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లాటి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ.. 1994 సంవత్సరంలో ప్రకాశం జిల్లాలో స్థాపించబడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. సమాజంలో తరతరాలుగా మాదిగలకు విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమాలను ప్రశ్నిస్తూ గ్రామ గ్రామాన మాదిగలను చైతన్యం పరుస్తూ జాతీయ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపించిందన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న వారు ఈ సమాజంలో నేడు గర్వంగా కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే ఇది మందకృష్ణ పుణ్యమేనన్నారు.

అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మల్లేష్ , నాయకులు మంగళారం శంకర్, గ్యార జంగయ్య, పల్లాటి సురేష్, యాదయ్య, ముత్యాల రాజు, చిత్రం గాలయ్య, మంగళారం నాగరాజు, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై7): మండంలోని చిన్నా తూఫ్రా గ్రామానికి చెందిన దేశాల యాద మ్మ ఆనారోగ్యం సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థిక పరిస్థితి బాగలేక చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు రాజుగొల్లూరిని సంప్రదించాగా ఆయన వేంటనే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెఎల్ఆర్‌ను కలసి సిఎం రిలిఫ్ పంఢ్‌ను అప్లయ్ చేయించారు. ఆదివారం మండలంలోని చిన్నతూఫ్రా గ్రామంలో లబ్ధిదారులకు సిఎం రిలిఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య పరిరక్షణకు సిఎం సహాయం నిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు వరంలాంటిదని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆధునాతన వైద్య సేవలను పొందేందుకే సిఎం సహాయ నిధి అండగా ఉంటుందని అన్నారు. యాదమ్మ కుటుంబ సభ్యులైన ప్రేమ్‌కుమార్‌కు 60వేల రూపాయాల సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు రమేష్,జనరల్ సెక్రటరీ రవికుమార్,ఉమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 07):జల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం జల్ పల్లి ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా జల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లను, గ్రామంలోని మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహా, రామారావు, దానయ్య, యాదగిరి, దర్శన్, మహేందర్, జంగయ్య, శివకుమార్, దేవేందర్, గణేష్, జీవన్, జల్ పల్లి నాయకులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు బుడుమల యాదగిరి, కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, శ్రీధర్ గౌడ్, నాయకులు సుధాకర్ గౌడ్, శాంత్ కుమార్, స్థానికులు బాలరాజు, బాలయ్య, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి మందకృష్ణ మాదిగ పోరాటం ఎనలేనిది

**- పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య - కుల్కచర్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 07)దళితుల అభ్యున్నతి కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటం ఎనలేనిదని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ పథక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం వలనే మాదిగలోని ఉప కులాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు నాగని వెంకట్రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు, మాజీ మండల దళిత సంఘం అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు దగ్గుల సురేష్, జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూర్ వెంకటయ్య, ఉపాధ్యక్షులు దూలకాడి మొగులయ్య, ప్రచార కార్యదర్శి పోతగల బాలకృష్ణ, సాంస్కృతిక అధ్యక్షులు బక్కని వెంకటయ్య, హనుమంతు, పడగల భాస్కర్, దొమ్మ బాబు, మేకల యాదగిరి, నరసింహులు, పోతగల గోపాల్, తుప్పలి వెంకట్రాములు, భీమయ్య, శ్రీను, నాగని మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం వద్దు అనిపిస్తే రాజీనామా చేసి రాజకీయాల్లోకి రండి" - బీజేపీ ఘాటు వ్యాఖ్య

**... కాంగ్రెస్ నేతతో కలిసి పర్యటించిన కమిషనర్ తీరుపై మండిపడిన నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొండ బోయిన నాగరాజు యాదవ్**



కీసర,మేజర్ న్యూస్ (జూలై, 07): నగర పాలక అధికారిగా ఉండి, ఓ పార్టీ అధ్యక్షుడితో కలిసి కాలనీల్లో తిరిగే స్థాయికి దిగజారడం దేనికి సంకేతమో ప్రజలే అర్థం చేసుకోవాలని బీజేపీ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు కొండ బోయిన నాగరాజు యాదవ్ మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని తోడుగా తీసుకొని కాలనీల్లో సమస్యలపై అధికారిక పర్యటనలు నిర్వహించిన ఘటనపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

"ఇది పూర్తిగా ప్రభుత్వ నియమాలకు విరుద్ధమైన చర్య. అధికారుల బాధ్యత ప్రజల సంక్షేమం. కానీ పార్టీ నేతల వెంట తిరిగితే అది పాలనా స్వచ్ఛతను అపహాస్యం చేయడమే" అని నాగరాజు సోమవారం మీడియాతో వ్యాఖ్యానించారు.

ఇటీవల కమిషనర్ భాస్కర్ రెడ్డి %-% నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడితో కలిసి కొన్ని కాలనీల్లో సమస్యలపై సందర్శనలు చేయడం



నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తో కలిసి ఇటీవల.. కాలనీలలో పర్యటిస్తున్న కమీషనర్ భాస్కర్ రెడ్డి

వివాదాస్పదమైంది.

"ఇలాంటి పర్యటనలు నిర్వహించాలనుకుంటే, ప్రతి పార్టీ నాయకుడిని పిలిచి సమానంగా వ్యవహరించాలి. లేదంటే ఉద్యోగానికి రాజీనామా చేసి, నేరుగా రాజకీయాల్లోకి రావాలి. అధికార పదవిలో ఉండి ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం తగదు %-% ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం" అని ఆయన స్పష్టంగా హెచ్చరించారు.

అలాగే,"ప్రజల్లో పాలనా వ్యవస్థపై నమ్మకం కాపాడటం అధికారుల ప్రథమ కర్తవ్యం. కానీ ఈ తరహా ప్రవర్తనలతో ఆ నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉంది. కమిషనర్ వెంటనే వివరణ ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలి. అవసరమైతే సంబంధిత శాఖ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని నాగరాజు డిమాండ్ చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం

**-కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్**



చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూలై 07): పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ పంచాయితీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసి,ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి నేడు లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా ఇస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కర్ణాకర్ రెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,మన్యం,గ్రామ నాయకులు రాజేందర్ రెడ్డి,రాములు,మల్లయ్య,చంద్రమౌళి,నారాయణ,గజ్జి మల్లయ్య,గజ్జి మాసయ్య,గజ్జి వెంకటయ్య,చంద్రయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగికి ఘన సన్మానం




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 07)కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కిషోర్ పదోన్నతిపై వెళ్లడంతో సోమవారం మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అధ్యక్షతన వీడుకోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇన్చార్జ్ కార్యదర్శిగా వచ్చిన సారంగపాణి ని ఆహ్వానం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాంచంద్రయ్య, రాంచందర్ నాయక్, భరత్ కుమార్ రెడ్డి, శివరాజు తదితరులు పాల్గొన్నారు

# అదుపుతప్పిన బైక్ -వ్యక్తి మృతి

**- నిర్లక్ష్యంపై స్థానికుల ఆందోళన - సత్యనారాయణ కాలనీ వద్ద ఘటన**

**- రోడ్డుపై బైఠాయించిన కాలనీవాసులు, ట్రాఫిక్‌కు అంతరాయం**







కీసర,మేజర్ న్యూస్ (జూలై 7):కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ జూడియో వద్ద సోమవారం జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు.

నారపల్లికి చెందిన బాసిత్ (37) అనే వ్యక్తి తన స్నేహితుడు స్వామి (32)తో కలిసి పనుల నిమిత్తం నాగారం వెళ్తుండగా, సత్యనారాయణ కాలనీ సమీపంలో బైక్ అదుపుతప్పి పడిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ బాసిత్ పై నుంచి వెళ్ళడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. స్వామికి స్వల్ప గాయాలయ్యాయి.రోడ్డు విస్తరణ పనుల్లో నిర్వాహకుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించిన కాలనీవాసులు ఘటనా స్థలంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. "పరిస్థితి చూసినా, రహదారి పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. ఇది కేవలం రోడ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే జరిగింది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి వచ్చేవరకు తమ నిరసన కొనసాగిస్తామని పేర్కొంటూ, వాహనాలను కిలోమీటర్ల మేర నిలిపివేసి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించారు.స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్,ఎస్సైలు వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి లు సిబ్బంది తో కలిసి ఆందోళన కారులను శాంతిప జేసీ, ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.ఆందోళన లో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,కౌకుట్ల రాహుల్ రెడ్డి పెద్ద ఎత్తున కాలనీ వాసులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు విజ్ఞప్తి...

**- నాగారం -యంనంపేట రోడ్డుపై జాగ్రత్త అవసరం: కౌకుట్ల చంద్రా రెడ్డి**

**- రోడ్డు విస్తరణ పనులు వేగవంతం - ఇప్పటివరకు 8 మంది ప్రాణనష్టం**

**- బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం**



కీసర,మేజర్ న్యూస్ (జూలై 7):నాగారం నుండి యంనంపేట వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాల్సిందిగా అధికారులు సూచిస్తున్నారు.

ఈ మార్గంలో సోమవారం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు ఈ రోడ్డుపై జరిగిన వివిధ ప్రమాదాల్లో 8 మంది మరణించారని, దీనికి కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి పేద కుటుంబానికి చెందినవాడిగా గుర్తించగా, ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం అందించడంలో జిల్లా పాలన సహకరించిందని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచినందుకు నాగారం, నారపల్లి మైనార్టీ సంఘాల వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ నేపథ్యంలో రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కాంట్రాక్టర్‌కు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. సంబంధిత కాంట్రాక్టర్ ఆగస్టు 15 నాటికి పనులు పూర్తిచేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రజావాణిలో దరఖాస్తులపై తక్షణ స్పందనకు చర్యలు ప్రారంభం

## -"ప్రతి సమస్యను బాధ్యతగా చూడండి" - అధికారులకు అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సూచన







మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 7):ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును గౌరవపూర్వకంగా స్వీకరించి, విభాగానుసారంగా తక్షణమే విచారణ చేసి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియల సమక్షంలో మొత్తం 102 దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా రాధిక గుప్తా మాట్లాడుతూ %"ప్రజలు ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తున్నారు. వారి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి దరఖాస్తును సత్వరమే పరిశీలించి పరిష్కరించాలి. తిరస్కరణ జరిగితే, దాని వెనుక ఉన్న కారణాన్ని అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలి," అని తెలిపారు. అలాగే, దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ... రెవెన్యూ దరఖాస్తులే ఎక్కువ %-% భూ - అక్రమ నిర్మాణాల సమస్యలు యథాతథంప్రజావాణిలో అందుతున్న దరఖాస్తుల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందిన సమస్యలే వచ్చాయి. భూ సమస్యల కింద దాఖలైన దరఖాస్తులు,అలాగే మున్సిపాలిటీ ల పరిధిలో ఎక్కువ అక్రమ అనుమతులులేని నిర్మాణాల ఫిర్యాదుల..వెల్లువ ఇప్పటికీ తగ్గడం లేదు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కారం లేకపోవడంతో, పౌరులు మళ్లీ మళ్లీ అదే సమస్యను అధికారుల ముందుకు తీసుకొస్తున్నారు.

పాత ఫిర్యాదులకు పరిష్కారం లేకుండా ఉండటంతో, ప్రజలు అసహనానికి లోనవుతున్నారు. "ఒకసారి ఇచ్చిన ఫిర్యాదునే మళ్ళీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మా సమస్యలపై క్షేత్రస్థాయిలో అధికారులు వెంటనే స్పందించాలి" అని,జిల్లా కలెక్టర్ ఈ సమస్యల పరిష్కారం పై చర్యలు తీసుకోవాలని పలువురు అర్జీదారులు కోరుతున్నారు.

# ఎంఈఓ కార్యాలయం సాక్షిగా కిస్మత్పూర్ ప్రభుత్వ పాఠశాలలో

# పందుల సంచారంతో పాటు మందుబాబులకు అడ్డాగా మారింది








గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 06)గండిపేట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలను సక్రమ మార్గాల్లో నడిపించే మండల విద్యా అధికారి తన కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పందుల సంచారం తో పాటు మందుబాబులకు అడ్డాగా మారింది స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు . బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ ప్రభుత్వ పాఠశాలలో పందుల సంచరిస్తున్నాయని . వీటితోపాటు కొంతమంది చీకటి సమయంలో మందుబాబులు మద్యం సేవించడానికి ప్రభుత్వ పాఠశాలను అడ్డాగా మార్చుకున్నారని తెలిపారు. మండల పరిధిలోని విద్యాలయాలను క్రమశిక్షణలో నడిపించవలసిన మండల విద్యా అధికారి కార్యాలయంలోని పరిస్థితి ఇలా ఉంటే మండలంలోని మిగతా పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా అధికారులు ఉండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు? ప్రభుత్వ పాఠశాలల అపరిశుభ్రంగా ఉండడం వలన విద్యార్థులకు పలు వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. నీతులు చెప్పే ఉపాధ్యాయులకు తమ పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవడం తెలియదా అని నిలదీశారు . గొప్పలు చెప్పుకునే మండల విద్యాధికారి కి తన ప్రక్కనే పందులు సంచరించడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మండల విద్యాధికారి ఉపాధ్యాయులు నిద్రమత్తును వీడి కిస్మత్పూర్ ప్రభుత్వ పాఠశాల ను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించాలని డిఈకి వినతి పత్రం అందజేసిన నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 07) :రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొంద్రు పురుషోత్తం అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం విద్యుత్ డీ.ఈ నరేష్ కుమార్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లోని ల్యాండ్ మార్క్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి లో కరెంట్ స్తంభం ప్రమాదకరంగా ఉందన్నారు. గతంలో స్కూల్ విద్యార్థులకు చెందిన బస్సులు అనేక ప్రమాదాలకు గురయ్యాయని, ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల బస్సులు రాకపోకలు చేపడుతున్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ముందు జాగ్రత్త చర్యగా రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన విద్యుత్ అధికారులు త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను త్వరాగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 7): నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అధికారులకు కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం మండంలోని పెద్దమ్మ తండా నుండి కొత్తురు వరకు మంజూరైన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... రోడ్డు సౌకర్యం సరిగాలేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డును త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు ,బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్



పరిగి. మేజర్ న్యూస్ (జులై 07). తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఇటీవల కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మాగారములు, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన (ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి) గడ్డం వివేక్ వెంకటస్వామిని సోమవారం సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిగా ప్రజలకు సేవచేసే పనిలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-అబ్జర్వర్ దయాకర్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ మీర్ అలీమ్ ఖాన్ , పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు..!





కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 7): ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతీ మండల కేంద్రంలో రెండు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఒక్కోక్కటికి రూ.20 లక్షల చొప్పున మంజూర్ చేసింది. కొడంగల్ పట్టణంలోని ఎస్టీ హస్టల్ ముందు రూ.20 లక్షలతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనుల్లో సదరు కాంట్రాక్టర్ ఇష్టారీతిన నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ పనులు చేపడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాసిరకం పనులతో క్యూరింగ్ సరిగా చేపట్టడం లేదనే విమర్శలు వెలువడుతున్నాయి. పనుల్లో నాణ్యత పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై పీఆర్ ఏఈ రవికిరణ్‌రెడ్డిని వివరణ కోరగా పనుల నాణ్యతపై పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి



## డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్

పూడూర్ మేజర్ న్యూస్ (జులై 07): ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పిహెచ్సీ సెంటర్లో అంగవైకల్యం క్యాంపును నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంగ వైకల్యం కలిగిన వారు అధైర్య పడకూడదని అన్నారు. పేషెంట్లకు స్క్రీనింగ్ చేసి రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.వైద్య పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవిక రెడ్డి, డాక్టర్ మహమూద్ ఫారుఖి, ఆకార్ ఆశ ఫౌండేషన్ డాక్టర్ సుజనా,ఎమ్మెల్ హెచ్పిఎస్, సూపర్వైజర్స్, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బందయ్యకు సన్మానం



దోమ, మేజర్న్యూస్ (జులై 07): దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బందయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ ను కార్యవర్గ సభ్యులను సన్మానిస్తూన కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రాఘవేందర్ రెడ్డి. ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మందకృష్ణ మాదిగజన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, మొగులయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై 07):మూడు చింతల పల్లి పురపాలక సంఘం లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటికల గోపి ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం లక్ష్మాపూర్ గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మాజీ ఉపసర్పంచ్ కటికల వైద్యనాథ్, యువ నాయకులు క్యాతం మధు కృష్ణ, గ్రామస్తులు రాజారాం శ్రీనివాస్ గౌడ్, బాబు దాస్, వెంకటేష్ నాయక్, ఎల్లగౌని బాలేష్ గౌడ్, కొమ్ము లక్ష్మణ్, జయల పాండు, కావలి సందీప్ ఉన్నారు.

## వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

### సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 07)వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని ఎన్ పీ ఆర్ డీ వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. వికలాంగుల పెండింగ్ పెన్షన్ మంజూరు చేయాలంటూ సోమవారం చేవెళ్ల తహశీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ… వికలాంగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, చేయూత పెన్షన్ కోసం 24. 85 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పెండింగ్ పెన్షన్ మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, తెలంగాణ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేటివ్ చట్టాలకు సవరణ చేసి స్థానిక పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలలో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. దేశంలో ఇప్పటికే తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో వికలాంగులకు స్థానిక సంస్థలు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టాలు అమలు చేశారన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కూడా స్థానిక సంస్థలు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు నాగేష్, సభ్యులు రామ్ రెడ్డి తదితరులున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి



శామీర్ పేట,మేజర్ న్యూస్ (జులై 07):కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం…… శామీర్ పేట గ్రామానికి చెందిన బొసాల నరసింహ ( 26) వృత్తి రిత్య డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. గత 8 నెలల క్రితమే వివాహం జరిగింది. నరసింహ వృత్తి రిత్య ఉత్తరప్రదేశ్ కి వెళ్ళాడు. తన భార్య అమీర్పేట్ లోని తన పుట్టింటికి వెళ్ళింది. నరసింహ ఉత్తరప్రదేశ్ నుండి తిరిగి వచ్చి తన భార్యకు ఫోన్ చేసి ఇంటికి రావాలని కోరడంతో తన భార్య మద్యం మానేస్తే కానీ, నేను రాను అనడంతో వీరి మధ్య ఇద్దరికి ఫోన్లోనే వాగ్వాదం చోటుచేసుకుంది. మనస్తాపానికి గురైన నరసింహ ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల భర్తీ పోస్టుల కోసం జూలై 9న ఇంటర్వ్యూ

### అర్హులైన అభ్యర్థులు హాజరు కావచ్చు: ప్రిన్సిపాల్ వన జాత

కీసర,మేజర్ న్యూస్, జూలై,7): కీసర మహాత్మా జ్యోతి బాపూలే మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. వనజాత ఓ ప్రకటన లో తెలిపారు.పోస్టులు ఖాళీగా ఉన్న విభాగాలు:పొలిటికల్ సైన్స్ (01), ఫిజిక్స్ (01), అప్లైడ్ న్యూట్రిషన్ (01), న్యూట్రిషన్ (01), ఫ్యాషన్ టెక్నాలజీ (03), ఇంగ్లీష్ (02), ఎకనామిక్స్ (01), ఎంఎస్సీ (డేటా సైన్స్/అనలిటిక్స్) లేదా ఎంసిఏ (అనలిటిక్స్) (01).అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. బోధన అనుభవం ఉండాలి. యుజీసీ నెట్ లేదా సెట్ అర్హత గలవారికి ప్రాధాన్యత ఇస్తారు.అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జూలై 9, 2025 ఉదయం 11 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలి.అధిక సమాచారం కోసం 7680941485 నంబరును సంప్రదించవచ్చు.

## శివాలయ నిర్మాణానికి రూ. 51 వేల విరాళం

### ★ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్



పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 07): శివాలయ నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్ 51,000 విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సోమవారం మండల పరిధిలోని బార్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి 51 వేల ఆర్థిక సాయం అందించి ఆలయ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ… గ్రామాల అభివృద్ధి తో పాటు దేవాలయాలు కూడా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణంలో తను పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి,ప్రభాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డిమల్లయ్య ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాప్‌లో రూ. 4.38 లక్షల చోరీ






చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 07)గుర్తుతెలియని వ్యక్తులు వైన్ షాప్ లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మున్సిపల్ లోని కందవాడ చౌరస్తాలో శ్రీ లక్ష్మీనరసింహ వైన్ షాప్ ఉంది. ఈ వైన్ షాపులో సంద్యాల రాజేందర్ రెడ్డి క్యాషియర్ గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజు షాప్ లో రూ. 3 లక్షల 50వేల నుంచి రూ.4 లక్షల 50వేల వరకు కౌంటర్ అవుతుందని, ప్రతి రోజు వచ్చిన డబ్బులను యజమాని శ్రీకాంత్ రెడ్డికి అప్పజెప్పేవాడు. యజమాని శ్రీశైలం వెళ్లడంతో ఆదివారం షాప్ ద్వారా వచ్చిన రూ. 3 లక్షల 8వేలు , కూల్ పాయింట్ అద్దె రూ. లక్ష 30వేలు లెక్కించి మొత్తం రూ. 4 లక్షల 38వేలను షాపులోని కౌంటర్ లో ఉంచి రాత్రి 10 గంటలకు తాళం వేసి వెళ్ళాడు. సోమవారం యధావిధిగా వైన్ షాప్ కు వచ్చి చూడగా వెనక వైపు గోడ రంధ్రం ఉండటంతో సీసీ కెమెరాలను పరిశీలించారు. తెల్లవారుజాముల 3 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ముఖానికి కవర్ కట్టుకొని వైన్ షాప్ వెనుక భాగంలో డ్రిల్లింగ్ మిషన్ ద్వారా రంధ్రం చేసి లోపలికి వచ్చినట్లు గుర్తించారు. కౌంటర్ లో ఉన్న రూ. 4లక్షల 38వేలు ఎత్తుకెళ్లారని బాధితుడు ఫిర్యాదు. చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జీటీఏ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### -జీటీఏ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ నరసింహ



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జులై 07)జీటీఏ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జీటీఏ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ నరసింహ తెలిపారు జిటిఏ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ… ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన అన్ని క్యాడర్లలో ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీటీఏ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుధాకర్, సంఘం కార్యవర్గ సభ్యులు జీవీ రమణకుమార్, జె రజినీకాంత్ రెడ్డి, బి వీరన్న, టి సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికేందుకు గిరిజన బంజారాలంతా తరలిరావాలి

★ఈనెల 11న వివిధ అభివృద్ధి పనుల భూమిపూజకు మాడ్గుల మండలానికి ముగ్గురు రాష్ట్ర మంత్రుల రాక

★కార్యక్రమానికి గిరిజన, బంజారాలంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జటావత్ లాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 07): మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 11న నిర్వహించే వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలకు ముగ్గురు రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జటావత్ లాలునాయక్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలోనే వెనుకబడ్డ మాడ్గుల మండలాభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, శాయశక్తుల కృషిచేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు మండల గిరిజన, బంజారాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు లాలునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండల ప్రజలు, మారుమూల గిరిజర బంజారాలందరికి 24గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు మాడ్గుల పిహెచ్‌సిని 12కోట్ల 70లక్షల రూపాయలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మార్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మండల ప్రజలకు మెరుగైన రహదారి వ్యవస్థ ఏర్పాటుచేసేందుకు శ్రీశైలం – హైద్రాబాద్ జాతీయ రహదారి నుండి సాగర్‌రోడ్డు వరకు 75కోట్ల రూపాయల నిధులతో డబుల్‌రోడ్డు పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు 4కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించినట్లు లాలునాయక్ వివరించారు. ఈనెల 11న ఆయా అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి వస్తున్న రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికేందుకు మండల వ్యాప్తంగా గిరిజన బంజారాలంతా తరలిరావాలని లాలునాయక్ కోరారు.

# బాలాపూర్ గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరణ

★ కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎమ్మార్పీఎస్ ఆదినేత మందకృష్ణ మాదిగ జన్మదినం వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07):బాలాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం దండోరా దళపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా మాజీ అధికార ప్రతినిధి బాలాపూర్ మండల్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ హజ్రై బాలాపూర్ గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ జండా ను ఘనంగా ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమావేసి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మందకృష్ణ జన్మ ఈ సమాజానికి ఒక వరం లాంటిది,నీ పుట్టుకతో ఈ సమాజానికి సాధించిన విజయాలు ఎన్నో ఎన్నెన్నో అన్నారు. కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది మీరని కొనియాడారు. దాదాపు 30 లక్షల మంది వితంతువుల కన్నీళ్లు తుడిచి, 60 లక్షల మంది ముసలి వాళ్లకు భరోసానిచ్చారు. పేదవాడి జీవనానికి ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించి పెట్టారన్నారు. ఈ సమాజానికి ఇన్ని విజయాలు సాధించిన దండోరా దళపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలింగని జంగయ్య, ఎర్ర జగన్, జొన్నాడ యాదయ్య, బీసీ నాయకులు అంజా బాల్ రాజ్, మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ గడ్డం వెంకటేష్, బోయిని ఎల్లన్న మాదిగ, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ, అధ్యక్షులు మాజీ పుటగళ్ల రాము మాదిగ, దండోరా సోషల్ మీడియా ఆనంద్ మాదిగ, డీకే నరసింహా మాదిగ, జంగిలి సంజీవ మాదిగ, జనార్ధన్ మాదిగ, మహిళా నాయకురాలు ఇందిరా మాదిగ, అరుణ్, వంక ప్రభాకర్ మాదిగ, కపాటి నరసింహా మాదిగ, అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ స్కూల్ డైరెక్టర్ స్వర్గీయ అనురాధ చిత్రపటానికి ఘన నివాళి

రెండో ఏడాది స్వర్గీయ బెర్ల అనురాధ వర్ధంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07):బడంగ్ పేట్ లోని లార్డ్స్ పాఠశాల డైరెక్టర్ స్వర్గీయ బెర్ల అనురాధ రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ... స్వర్గీయ డైరెక్టర్ అనురాధ ఆశయాలను సాధించే ప్రయత్నం ఎల్లప్పుడూ కొనసాగాలని వారు అన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సతీమణి స్వర్గీయ అనురాధ మరణం తీరని లోటని, ఆమె ఆత్మ కు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా హృదయపూర్వకంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమం లోడైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 07):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి చెందిన బుర్రకాయల శివకుమార్ భార్య కె మాధవి (24) గృహిణి. ఈనెల 6న ఉదయం 11:30 గంటలకు ఇంట్లో నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తన భార్య గురించి శివకుమార్ చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో శివకుమార్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఆర్కపల్లి హనుమాన్ భూముల పరిరక్షణకై ఎమ్మెల్యేకు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 07): మాడ్గుల మండలం ఆర్కపల్లి హనుమాన్ దేవాలయానికి చెందిన 33 ఎకరాల భూములకు సంబంధించి ఆర్డీఓ జారీ చేసిన ఓఆర్‌సిని రద్దుచేయించాలని కోరుతూ సోమవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సినియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మండల ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, హనుమాన్ ఆలయకమిటి చైర్మన్, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డిలు తెలిపారు. ఆలయ భూములపై అక్రమంగా జారీ చేసిన ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికెట్‌ను రద్దుచేయాలని జిల్లా కలెక్టర్, రాజస్వమండలాధికారికి పలుమార్లు విన్నపించినా పట్టించుకోవడం లేదని వారు ఎమ్మెల్యేతో వాపోయినట్లు వివరించారు. ఈ మేరకు తమ వినతిపై స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓలతో మాట్లాడి ఓఆర్‌సి రద్దుకు కృషిచేస్తానని భరోసానిచ్చినట్లు శ్రీనివాస్‌ప్రజాపతి, తిరుపతిరెడ్డిలు వివరించారు. వినతిపత్రం అందజేసినవారిలో ఆర్కపల్లి హనుమాన్ దేవాలయకమిటి చైర్మన్ అంతిరెడ్డి, గ్రామ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఆలయకమిటి సభ్యులు ఏర్పుల శివలింగం, జమలాపురం రాంకిషన్ తదితరులు ఉన్నట్లు వారు వివరించారు.

# ఈనెల 10న గురుపూర్ణిమ వేడుకలు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 07) ఈనెల 10 తేదీన పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించనున్నట్లు షిరిడి సాయిబాబా సేవా సంస్థాన్ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురు పూర్ణిమ వేడుకలను పురస్కరించుకొని ఆలయంలో అభిషేకాలు, వ్రతాలు, పూజలు, సాంస్కృతిక,కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# లార్డ్స్ స్కూల్‌లో షీ టీమ్ అవగాహనా సదస్సు




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07):బడంగ్ పేట్ లోని లార్డ్స్ స్కూల్ కి వనస్థలిపురం షీ టీమ్ వచ్చి విద్యార్థులకు తెలియని వారితో ప్రవర్తన, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, దుస్తులు ధరించే విధానం, సైబర్ క్రైమ్, సమాజంలో ఎలా ప్రవర్తించాలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమం లో లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు మంచి ప్రవర్తన తో ఉంటే వారి భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వి ఎస్ కేర్ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి మాజి మేయరు






బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 07): మహేశ్వరం నియోజ కవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ ఎక్స రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వి ఎస్ కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బి ఎం సి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గజ్జెల రాంచందర్, యాజమాన్యం డా.రామ్ ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సి హాస్టల్‌లో సీట్లు పెంచాలని ఏబీవీపీఆధ్వర్యంలో అడిషనల్ కలె క్టర్ వినతి పత్రం



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూలై7): ఏబీవీపీ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయలంలో అడిషనల్ కలెక్టర్ ప్రణీత సింగ్‌కి ఎస్సీ హాస్టల్‌లో సీట్లను పెంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలు చుట్టుపక్కల ఉన్న తండాలు గాని గ్రామాలు గాని ఆడపిల్లలు హాస్టల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు సయ్యద్, అభిలాష్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై7): ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ గ్రహిత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మారీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసింది అని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య శ్రీ, ఆసరా పెంక్షనులు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల ఉద్యోగాలు , మహిళల కోసం పాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించింది అని అన్నారు. ఈ ఫలితాలు అన్ని వర్గాలు పొందుతున్నారు అని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుంది అని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఏబిసిడి

## ఘనంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

వర్గీకరణ కోసం పోరాటం చేసి వర్గీకరణ సాధించాం అని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, తొంట జంగన్న మాదిగ, కుమార్ మాదిగ, సంతోష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మల్లేష్ మాదిగ, అర్జున్ మాదిగ, శంకరయ్య మాదిగ, గణేష్ మాదిగ,కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ ,ఉపాధ్యాక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ , కొండని మహేందర్ మాదిగ, ఆరడి వెంకటేష్ యాదవ్, శాయిని జైపాల్ రెడ్డి, బొజ్జం కిస్టయ్యా యాదవ్, పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్, రామకృష్ణ గౌడ్, కొండని శేఖర్, బడుసు నాగరాజు, మల్లేష్ యాదవ్, రాములు మాదిగ, తిరుమలి కృష్ణ, తిరుమలి జంగయ్య , ప్రేమరాజ్, పెంజర్ల రాఘు వేందర్,శ్రీకాంత్, ఎర్ర నవీన్ కుమార్, బావయ్య, కొండని శ్రీను, చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# నాదర్గుల్ మెయిన్ రోడ్ త్వరగా పూర్తి కావాలి

## స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు పర్యవేక్షణ



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07):నాదర్గుల్ గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు విస్తరణ పనులను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పర్యవేక్షించారు. రోడ్డు విస్తరణ పనుల్లో అందరు సహకారం కావాలని గ్రామ ప్రజలను కోరారు. నాదర్గుల్ మెయిన్ రోడ్డు అభివృద్ధి అనేది అందరి బాధ్యత అన్నారు. ఈనెల 20 తారీకు వరకు మెయిన్ రోడ్డు సిసి రోడ్డు తొందరగా చేయాలనేది ఎమ్మెల్యే ఆదేశాలన్నారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ మాజీ సర్పంచ్ ఎల్చల సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మర్రిజగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అంకంగారి కుమార్ గౌడ్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు కోటగిరి జంగయ్య. 27వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు దండు యాదయ్య , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపల్లి సుధాకర్ యాదవ, బోద్ర మోని శ్రీరాములు, రామోజీ నరేష్ చారి, కర్రే రాజు, దండు కొమురయ్య,కంది కంటి పెంటయ్య గౌడ్, తిరుపెల్లి నవీన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అందరు పర్వేక్షించారు.

# ఉన్నవారికీ, లేనివారికీ కావలసిన ఏకైక సంపద ఆరోగ్యం మాత్రమే

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామగౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సృష్టిలోని అన్ని సంపదలకన్నా ఆరోగ్యంగా జీవించడమే అసలైన సంపద అని, ఆర్థికంగా ఎంత ఉన్నత స్థితిలో ఉన్నా ఆరోగ్యం ఉన్నతంగా లేనప్పుడు ఆ సంపద ఉన్నా లేనట్లేనని ఉన్నవారికీ, లేనివారికీ కావలసిన ఏకైక సంపద ఆరోగ్యం మాత్రమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామగౌడ్ అన్నారు. బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీలో ఆదివారం సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి వ్యవస్థపాక అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపురం రామగౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఫస్ట్ హెల్త్ లాబ్స్ యజమాని చంద్రశేఖర్ పుష్పగుచం ఇచ్చి సన్మానంచారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతు ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదాన్ని యువత నిత్యం పాటిస్తూ ఆచరణలో పెట్టడమే కాకుండా అన్ని వర్గాలకు ఆరోగ్యకరమైన సమాజంపై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తున్న ఫస్ట్ హెల్త్ లాబ్స్ యాజమాన్యానికి, సేవ సమితి ముఖ్య కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



సే నో టు డ్రగ్స్ పై సమాజాన్ని చైతన్య పర్చాలి

మాదకద్రవ్యాలు నిరోధం (సే నో టు డ్రగ్స్) పై సమాజాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని, విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్ సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను ఈ సందర్భంగా రామా గౌడ్ వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి అనురాగ్ సేవ సమితి అధ్యక్షులు ఎండి. షబ్బీర్ అహ్మద్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు రాజకుమార్, శ్రీధర్ గౌడ్, వీ. శ్రీనివాస్, వేణు, దుర్గ శ్రీనివాస్, హరి, అజయ్ కుమార్, సుభాని, జితేందర్ రెడ్డి, పూజారి రాజు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 15 లక్షల వ్యయంతో హనుమాన్ దేవాలయంలో షెడ్డు నిర్మాణం

## నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 07):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయంలో రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న షెడ్డు పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేవాలయ పరిసరాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించే దిశగా ఈ నిర్మాణం చేపట్టబడుతోంది, భక్తులు వేసవిలో ఎండ, వర్షాకాలంలో తడిచే సమస్యల నుంచి విముక్తి పొందేలా ఈ షెడ్ తో ప్రయోజనం ఉంటుందిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బి ఆర్ఎస్ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# కొడుకు అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 07): కొడుకు అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి గ్రామానికి చెందిన కాసుల దశరథ్ కు 7మంది కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అందరికీ వివాహం కాగా, అతని కుమారుడు కాసుల సుధాకర్ (35) తండ్రితో ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. పదేళ్ల క్రితం కాసుల దశరథ్ తన కుమార్తె అనిత పేరు మీద వారి ఇంటి సమీపంలో 200 చదరపు గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే ఈ నెల 5న రాత్రి 11 గంటలకు అతని కుమార్తె అనిత ఇంటికి వచ్చి, గతంలో తీసుకున్న 200 చదరపు గజాల స్థలంలో ఇల్లు కట్టబోతున్నానని, ఆమె తండ్రికి, అన్నకు తెలియజేసింది. ఈ విషయం తన కొడుకుకు నచ్చలేదు. దీంతో తన కొడుకు కాసుల సుధాకర్ ఈ నెల 6న రాత్రి 7 గంటలకు ఇంట్లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. మరుసటి రోజు ఉదయం 7గంటలకు అతను చనిపోతాడని తన తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో కాసుల దశరథ్ తన, మనవడు పవన్ తో కలిసి అతని కొడుకు గురించి బంధువుల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పాండురంగనగర్ విద్యార్థికి గూడూరి ఫౌండేషన్ ఆర్థిక సాయం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పాండురంగ నగర్‌లో ఉన్న హెూలీ క్రోస్ హై స్కూల్ రీ ఓపెన్ అయిన సందర్భంగా, పేద కుటుంబానికి చెందిన ఒక విద్యార్థి ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న గూడూరి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి, స్కూల్ యాజమాన్యం సహకారంతో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు నోట్‌బుక్స్, ఆయ్యలకి చీరలు అందజేయడం జరిగింది. స్కూల్ యాజమాన్యం తరఫున శివప్రసాద్ సర్, జ్యోతి గారు, నర్సమ్మాంబ గారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పంటలకు అవసరం మేరకు యూరియా వాడి అధిక దిగుబడులు పొందాలి

▶▶ పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది కాబటి మూడు, నాలుగు దఫాలుగా యూరియా వేయాలి ▶▶ ఎక్కువ మోతాదులో యూరియా వేయడం వల్ల చీడపీడలను ఆకర్షిస్తాయి ▶▶ ఆధీకృత ఫర్టిలైజర్ షాపుల్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది : మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 07): పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి దశ వరకు వుంటుందని , రైతులు పంటలకు అవసరం మేరకే యూరియా వాడాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి జి.అరుణకుమారి కోరారు. ఎక్కువ మోతాదులో యూరియా వాడడం వల్ల పంటలకు చీడపీడలు ఆకర్షించే ఆస్కారమున్నందున పంటకు మూడు నాలుగు దఫాలుగా యూరియా వేస్తే సరిపోతుందని ఆమె పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని ఆధీకృత ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా నిల్వలను సోమవారం వ్యవసాయాధికారిణి అరుణకుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా విక్రయిస్తున్న రశీదులు, రికార్డులు పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం యూరియా కొరకు వచ్చిన రైతులతో ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా కొరకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, మండల రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఆధీకృత ఫర్టిలైజర్ షాపుల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులంతా తమ పంటలకు అవసరం మేరకే యూరియా వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆగ్రో రైతుసేవా కేంద్రం డీలర్, శ్రీబాలాజీ ట్రేడర్స్ డీలర్, వివిధ గ్రామాల రైతులు విష్ణువర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి కడారి యాదయ్య. రాము. పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల దండోరా ఉద్యమం ఎమ్మార్పీఎస్ - శ్రీరామ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 07):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మహాజన నేత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మాదిగల దండోరా ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు యంజాల అర్జున్ అన్నారు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ. అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే ఒక అర్థం ఉంటుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ అని అన్నారు. సామాజిక అస్తిత్వా ఉద్యమాలలో దండోరా ఉద్యమం ఎమ్మార్పీఎస్ చారిత్రకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు గుర్రంపల్లి సంధ్య, భద్రమ్మ, కరుణమ్మ, రేణుక, మాధురి, రాధా, సరిత, సుగుణ,ఎమ్మార్పీఎస్ నాయకులు టి బాలరాజ్, నవపేట్ ఆంజనేయులు, కట్టెల గిరి, ఓంకార్, శేఖర్, గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఆటో డ్రైవర్లందరికీ పర్మిట్లు ఇవ్వాలి

★క్యాబ్ డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి, సిటీ త్రీ వీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హసీం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 07):హైదరాబాద్ నగరంలో త్రీవీలర్ లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్లకు మాత్రమే ఆన్ లైన్ లో దరఖాస్తూ చేసుకునే అవకాశం కల్పించి, అర్హులైన ఆటో డ్రైవర్లలందరికీ ఆటో పర్మిట్లు ఇవ్వాలని సిటీ ఆటో మోటర్ క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి, సిటీ త్రీ వీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ హసిమ్ మక్కి అన్నారు. సోమవారం బండ్ల గూడ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగిన వారికి ఆటో పర్మిట్ అవకాశం ఇవ్వకూడదని, నగరంలో చాలా మంది ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగి ఉన్నారని, దీంతో పూర్తిస్థాయిలో పర్మిట్లు ఫైనాన్సర్ల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని, ఆటో పర్మిట్లపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.ఎల్ పి జి, సి ఎన్ జి, ఎలక్ట్రిక్, ఆటోల దరఖాస్తులను సౌత్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్,ఆర్ టి ఓ కార్యాలయంలో స్వీకరిస్తే అసలు అయినా డ్రైవర్ లకు దక్కుతాయని లేనిచో ఫైనాన్సర్స్ చేతిలోకి వెలుతాయన్నారు.తమ సంస్థల తరఫున సౌత్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్, ఆర్ టి ఏ అధికారులకు వినతి పత్రాలు అందజె శమన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో త్రీవీలర్ లైసెన్స్ కలిగిన వారికే అవకాశం కల్పించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంఅదే విధానాన్ని అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం త్రీవీలర్ లైసెన్స్ కలిగిన వారికే పర్మిట్లను ఇచ్చిం దని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆటో కార్మికులకు ఉచితంగా ఆటోలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల పక్షాన తదితరులు ఉన్నారు.

# కోకాపేట్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం



గండిపేట్ మేజర్ న్యూస్( జులై 07)గండిపేట్ మండల పరిధిలోని కోకాపేట గ్రామం లో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించిన నాయకులు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమాన్ని కోకాపేట్ అధ్యక్షులు రామేశ్వరం అశోక్ మాదిగ ,రామేశ్వరం యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గండిపేట మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ల గారి గణేష్ మాదిగ మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాలకు పరిమితం కాకుండా. అన్నగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ ఆసరా పెన్షన్లు 6 కిలోల రేషన్ బియ్యం పెంపు తెలంగాణ అమరవీరుల ఉద్యోగాలు మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎంఆర్పీఎస్ పోరాడి సాధించిన విజయాలు అని గుర్తు చేశారు. ఈ ఫలితాలు అన్ని వర్గాల వారు పొందుతున్నారు అందువల్ల సమాప్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుంది అని తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసి సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని ఉద్ఘాటించారు. దీంతోపాటు గండిపేట్ మండలం లోని అన్ని గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం తో పాటు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించామని తెలిపారు. . కోకాపేట , నార్సింగ్ వట్టినాగులపల్లి , ఖానాపూర్ , పీరంచెరువు , హిమాయత్ సాగర్ గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించాము . ఈ కార్యక్రమంలో రామేశ్వరం అశోక్ మాదిగ, రామేశ్వరం యాదగిరి మాదిగ. వట్టి నాగులపల్లి ప్రశాంత్ మాదిగ, నార్సింగ్ అధ్యక్షులు రవికుమార్ మాదిగ, గౌతం మాదిగ, ఖానాపూర్ అధ్యక్షులు పెద్దపులి శంకర్ మాదిగ ,రాకేష్ మాదిగ కృష్ణ, మాదిగ ప్రశాంత్ మాదిగ, దిన్ను, రాజు మాదిగ, దప్పు అర్జున్ మాదిగ , కుమార్ మాదిగ. పుట్ల గారి గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారానికై అమెరికా వెళ్లిన లయన్స్ జిల్లా గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి




కందుకూరు, మేజర్ న్యూస్(జులై 07) లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఏ నూతన గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి వారి ధర్మపత్ని దీప రెడ్డితో కలసి తన పదవీ ప్రమాణస్వీకారానికై అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని ఓర్లాండోలో జరుగుతున్న 107 వ లయన్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కోసం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లాలోని ముఖ్య నాయకులు, మాజీ జిల్లా గవర్నర్లు వారికి సోమవారం సన్మానాలతో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రతి నూతన గవర్నర్ లయన్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో ప్రమాణ స్వీకారం చేయడం ఆనవాయితనిన ఈ సంవత్సరం ఇట్టి కార్యక్రమం అమెరికాలో జరుగుతున్నందున నూతన గవర్నర్ అయిన లయన్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి అమెరికాకు వెళ్తున్నారని వారు అక్కడ సెరిమోనీయస్ గా ప్రమాణ స్వీకారం చేసి,తిరిగి మన దేశానికి వచ్చి జిల్లాను విజయ పథంలో నడిపించగలరని మాజీ గవర్నర్ లయన్ జి చెన్నై కిషన్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు పి. డి. జి, జి.చెన్న కిషన్ రెడ్డి, ఇతర సలహాదారులు మాజీ గవర్నర్ లు మనోజ్ పురోహిత్, జూలూరు రఘు, సూరంపల్లి రాధాకృష్ణ, క్యాబినెట్ కార్యదర్శి తాళ్ళ అంజయ్య, కోశాధికారి భీమ్ రెడ్డి రామిరెడ్డి, రీజియన్ చైర్ పర్సన్స్, జనార్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, పరిటాల రాము, భరత్ రాజ్, సర్దార్ సంతోక్ సింగ్,సురేంద్ర మోహన్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



కందుకూరు, మేజర్ న్యూస్ ( జులై 07): ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని దెబ్బడగూడలో మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపల్లి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జెండా ను మాజీ సర్పంచ్ ఏనుగుల శ్రావణి జంగారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రాచేట్టు వెంకటయ్య, ఉపాధ్యక్షులు మల్లెపల్లి రాజు, మల్లెపల్లి బాలరాజు, మల్లెపల్లి అంజయ్య, మల్లెపల్లి ప్రభాకర్, మల్లేపల్లి సాంబయ్య, తాంద్ర సామేల్, రావి చెట్టు రాములు, మల్లెపల్లి కిషన్, మల్లేపల్లి జోసఫ్, మల్లెపల్లి సురేష్, మల్లిపల్లి సువర్ణ, మల్లెపల్లి లక్ష్మమ్మ, మల్లెపల్లి సంతోష, రాములమ్మ, యాదమ్మ, సత్యమ్మ,బాలమ్మ వంక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 4వ స్టోర్‌తో దక్షిణ భారత ఉనికిని పెంచుకున్న జైపూర్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్‌కు చెందిన, భారతదేశానికి అత్యంత ప్రియమైన హస్తకళల బ్రాండ్ అయిన జైపూర్, దక్షిణ భారతదేశంలో తన ఉనికిని బలోపేతం చేసుకుంటోంది. హైదరాబాద్‌లో తన నాల్గవ స్టోర్‌ను సారా సిటీ మాల్‌లో ప్రారంభించింది. తద్వారా జైపూర్ గొప్ప హస్తకళల వారసత్వాన్ని గుర్తుకు తెచ్చే వేదికగా మారింది. లోతైన సంప్రదాయాలు, వ్యక్తీకరణ కళాత్మకతకు పేరుగాంచిన తెలంగాణ, దేశవ్యాప్తంగా భారతీయ హస్తకళకు ప్రాణం పోసే జైపూర్ యొక్క నిరం తర ప్రయాణానికి సహజ నేపథ్యాన్ని అందిస్తుంది. ఈ ఆవిష్కరణ ఈబ్రాండ్ నిరంతర విస్తరణలో భాగం. కళాఖండాలను గౌరవిం చే, సంస్కృతి, డిజైన్ కథ చెప్పే ప్రపంచంలోకి కస్టమర్లను ఆహ్వానించే ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ ప్రదేశాల ద్వారా ఇది తన ఉనికిని బలోపేతం చేస్తుంది. హైదరాబాద్ మాకు ముఖ్యమైన, ప్రతిస్పందించే మార్కెట్. నగరంలో మా నాల్గవ స్టోర్ ప్రారంభించడం ఈ ప్రాంతంలో క్రాఫ్ట్-లీడ్ డిజైన్ పట్ల పెరుగుతున్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది" క్రాఫ్ట్ ఔత్సాహికులతో ప్రతిధ్వనించే డిజైన్ ద్వారా భారతదేశ కళాకార వారసత్వానికి జీవం పోసే స్థలాలను సృష్టించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో, ప్రత్యేక ఆభరణాల స్థలం ఒక గొప్పదనాన్ని కనుగొన్న క్షణాన్ని అందిస్తుంది.